P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Circular No: 9/SP-TS Date: 16/03/2020

To
The District Presidents/Executive Presidents
Zone In-charges

Sairam

Sub: Month of Giving and Forgiving – A Sadhana- Reg
-00-

As per the instructions of our respected All India President, I enclose herewith the attachments as per which we all need to engage ourselves in sadhana and observe **"GIVING & FORGIVING"** Principle as taught by our beloved Bhagawan. So let us all celebrate the month from 24th March 2020 to 24th April 2020 in view of our beloved Bhagawan's Aaradhana Mahotsavam.

For the convenience of our brothers and sisters, few activities have been listed out, which we all have been doing for the past few years. Pl find a PDF file attached herewith and you are requested to share till the last devotee in your district.

I earnestly request all to join in this sadhana and offer it at the Lotus Feet as this will hasten our experience of **Love All and Serve All - Help Ever and Hurt Never** in the true sense.

I pray to Bhagawan to bless us

In Sai Seva

P. Venkat Rao

(P. VENKAT RAO)

ఓం శ్రీ సాయిరాం

# శ్రీ సత్య సాయి సేవా సంస్థలు

## తెలంగాణ రాష్ట్రము

## వ్యక్తిగత పరివర్తనం నుండి ప్రపంచ పరివర్తనానికి

ప్రియమైన సాయి సోదర సోదరీమణులకు,

ప్రేమ పూర్వక సాయిరాం.

అంశము: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆరాధనా మహోత్సవము

శ్రీ సత్య సాయి సేవా సంస్థలలో సభ్యులు, భక్తులమైన మనమందరం 2020 మార్చి 24 తేదీ మంగళవారం నుండి 2020 ఏప్రిల్ 24 శుక్రవారం వరకు మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆరాధనా మాసంగా "ఇచ్చుట-క్షమించుట" (Giving and Forgiving) పేరుతో సాధకుల సేవా సాధనా మాసంగా పాటించుకుందాం.

భగవాన్ బాబా వారు తమ దివ్య అవతార ఉద్యమంలో గావించిన "విశ్వమానవాళిని సముద్ధరించడం" అనే సంకల్పం ప్రపంచంలోని ఏ మానవ మాత్రునికి ఊహించుటకు గాని, ఆలోచించుటకు గాని,అర్థం చేసుకోవడానికి గాని, నిర్ణయించడానికి గాని అసాధ్యమైన విషయం. అటువంటి మహోత్కృష్టమైన కార్యక్రమాన్ని సంకల్పించి, ఆచరణ పూర్వకంగా ఆవిష్కరించిన మన ప్రియ సాయి పరమాత్ముని దివ్య చరణాలకు అనంత కోటి ప్రణామములు సమర్పించుకుందాం.

2020 మార్చి 24 మంగళవారం నుండి 2020 ఏప్రిల్ 24 శుక్రవారం వరకు మనందరం మన మనసులను స్వామివారి దివ్య వైభవంతో నింపుకొని, నిరంతర నామస్మరణతో గడుపుదాం. దానివలన మన లోపల, బయట, సుగంధ పరిమళాలు వెదజిమ్మే పూలలో, పచ్చని చెట్లలో, కొండల్లో, కోనల్లో, ఎడారులలో, వాగులలో, వంకలలో, నదులలో, సముద్రాలలో, మేఘాలలో, మెరుపులలో, చల్లగాలిలో, వర్షంలో, జంతువులలో, పక్షులలో, చీకటిలో,

వెలుగులో, సూర్యునిలో, చంద్రునిలో, పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశములలో, సృష్టిలోని84 లక్షల జీవరాశులలో, ప్రకృతిలోని అణువణువులో విశ్వవ్యాప్తమై అనంత కోటి తేజోరాశిగా సమస్తము తానై ప్రకాశిస్తు న్నశ్రీ సత్యసాయి పరమాత్మని కృతజ్ఞతా పూర్వకంగా ఆరాధించి సేవించిన వారమవుతాము.

ఈ సందర్భంగా ఈ నెల రోజులు మనము నిస్వార్ధమైన ఆలోచనలతో, త్యాగ గుణములతో, ప్రేమ భావనలతో "ఇచ్చుట-క్షమించుట" (Giving and Forgiving) అనే ఆరాధనా మాసముగా పరిగణించి, ఆచరిద్దాం తద్వారా భగవాన్ బాబా వారు కల్పించిన మహా ఉద్యమానికి మన వంతు కర్తవ్యాన్ని త్రికరణశుద్ధి గానిర్వర్తించి, బాబావారి ఎడల మనకు గల భక్తిని, ప్రేమని మరింత దృఢపరచుకుందాం. ఎంతో ప్రేమతో, దయతో బాబా వారు సూచించి ఆచరించి, తిరిగి మనకి నేర్పించిన ప్రేమను, సేవను, విజ్ఞతను, విచక్షణను మరింత శ్రద్ధా భక్తు లతో అమలు పరిచి "నేను అనే స్వార్ధ భావన నుండి సాయి అనే దివ్య భావానికి" (I to SAI)ప్రయాణిద్దాం

అందుకోసం ఈ నెల రోజులు మనల్ని మనం ఎంతో దృఢనిశ్చయంతో నిజమైన శ్రీ సత్యసాయి దూతలుగా తీర్చిదిద్దు కుందాం బాబా వారిని హృదయపూర్వకంగా దృష్టిలోఉంచుకొని "ఇవ్వడం-క్షమించడం" ద్వారా నామస్మరణ, అర్పణము, సమర్పణ, ప్రేమ, సేవలను మరింత ఉజ్వలంగావిద్దాం కాబట్టి మనమందరం వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ నిశ్శబ్దంగా ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొ ని"వ్యక్తిగతపరివర్తనం నుండి ప్రపంచ పరివర్తనానికి" దోహదం చేద్దాం ఈ కార్యక్రమము పేరుకు 30 రోజుల కార్యక్రమమే అయినా, ఆ తర్వాత ఇది మనకు దివ్య జీవన మార్గం అవుతుందనడంలో సందేహం లేదు.

## ఆరాధనా మాసంలో పాటించవలసిన సాధన అంశములు

## 2020 మార్చి 24 నుండి 2020 ఏప్రిల్ 24 వరకు

### వ్యక్తిగత సాధనలు :

1) నిత్యం 108 సార్లు "ఓం శ్రీ సాయిరాం", 21 సార్లు "సాయి గాయత్రి" పఠనం

2) "సమస్త లోకాః సుఖినోభవంతు" 11 సార్లు పఠించుట (ఓం శాంతిః శాంతిః శాంతిః)

3) ప్రతిరోజు ప్రతి వ్యక్తి దయాగుణమునకు సంబంధించిన ఒక పని చేయడం

ఉదా:  పక్షులకు, పశువులకు మంచినీరు ఇంటిదగ్గర ఏర్పాటు చేయడం,  గుప్పెడు బియ్యం రోజు ప్రక్కన పెట్టి నారాయణ సేవకు వినియోగించడం వంటివి.

4) నిత్యము సాయి సాహిత్యం చదవడం

5) తక్కువగా మాట్లా డడం

6)  నిత్యము ధ్యానం చేయడం

7)  నిత్యం దీక్షా ప్రార్థన చేయడం

**సామూహిక సాధనలు (సమితి స్థా యి) :**

1) నామస్మరణ కార్యక్రమంలో బాలవికాస్ పిల్లలు, వారి తల్లిదండ్రులు కూడా పాల్గొ నేలాచేయడం

2) యువత పాల్గొ నడం

3)  ప్రతి సభ్యుడు పాల్గొ నడం

4)  ఆహార పదార్థములు ఇండ్ల నుండి ప్రోగుచేసి అర్హులైన నారాయణకు అందించడం

5)  నీటి ట్యాంకులు, చెరువులు, సరస్సులు లేక నదులు పరిశుభ్రం చేయడం

6)  మొక్కలు నాటడం

7)  గ్రామ సేవ

8) పారిశుద్ధ్యం,  ఆరోగ్యం గురించి అవగాహన కలిగించడం

9)  నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుని వారికి అన్నము, వస్త్రముల వంటివి అందించడం

10) జంతువులకు ఆహారం అందించడం

11) వారమునకు ఒకసారి భజన అనంతరం శ్రీ వారి గురించి, "ఇచ్చుట-క్షమించుట" గురించి పది నిమిషములకు మించకుండా చిన్న ప్రసంగం ఏర్పాటు చేయడం.

*****